క్లుప్తంగా

రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ

నరసాపురం: పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా, సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ సూచించారు. పట్టణంలోని 30వ వార్డులో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.54 లక్షలతో నిర్మిస్తున్న తారురోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రత్యేక నిధులతో పాటుగా జనరల్ ఫండ్స్ పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ర్‌పర్సన్ వెంట స్థానిక కౌన్సిలర్ అడిదల శ్యామల, అదిడల శరత్ పాల్గొన్నారు.

ఘనంగా లూథరన్ దేవాలయ వార్షికోత్సవం



లూథరన్ దేవాలయంలో సభ్యులను సన్మానిస్తున్న సంఘస్తులు

మొగల్తూరు: స్థానిక నక్కావారిపాలెంలోని క్రీస్తు లూథరన్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల డెలిగేట్స్‌గా ఎంపికైన బొడ్డుపల్లి సుబ్బారావు, కోనాల ప్రసాద్‌ను పేరిష్ 2 పాస్టర్ తలారి కొండయ్య మోజెష్ మార్టిన్, సంఘస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, సీఆర్ విల్లూరి లాజర్, దీపాటి వెంకటేష్, ఇంజేటి తాతారావు, కోనాల జాన్‌బాబు, మోకా మార్క్‌రాజు పాల్గొన్నారు.

19న పాలకొల్లులో ఏకపాత్రాభినయ పోటీలు

పాలకొల్లు అర్బన్: నటీనట సంక్షేమ సమాఖ్య, పాలకొల్లు ఆధ్వర్యంలో ఈ నెల 19న లయన్స్ కమ్యూనిటీ హాలులో సాయంత్రం 4 గంటల నుంచి పట్టణ, పరిసర ప్రాంత విద్యార్థులకు ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు కత్తుల రామమోహనరావు, తాళాబత్తుల వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుడాల హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ.1500 నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, ద్వితీయ బహుమతి రూ.1000 నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, తృతీయ బహుమతిగా రూ.750 నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, అలాగే ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులుగా ఒక్కొక్కరికి రూ.500 నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే పోటీల్లో పాల్గొనే ప్రతీ విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు వివరించారు.

సంపూర్ణ ఆరోగ్యామే ఆయుష్మాన్ భారత్ లక్ష్యం

పాలకొల్లు అర్బన్: ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రభుత్వాలు ఏర్పాటు చేసినట్లు లంకలకోడేరు ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా.భవాని ప్రసాద్ చెప్పారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మంగళవారం ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు చింతపల్లి లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీలు ఎస్.శ్రావణి, ఈద స్రవంతి, పి.ప్రశాంతి పాల్గొన్నారు.

అడవిపాలెంలో వైద్య పరీక్షలు

యలమంచిలి: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మేడపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ భారతి అడవిపాలెంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు, గర్భిణులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. తోట రామకృష్ణ, సిర్రా నాగరాజు, విస్సా అప్పారావు గ్రామ కార్యదర్శి కూనా వెంకట రామాంజనేయులు పాల్గొన్నారు.

క్షీరారామలింగేశ్వరస్వామి పాగా శోభాయాత్ర



క్షీరారామలింగేశ్వరస్వామి తలపాగా శోభాయాత్రలో పాల్గొన్న స్వాములు, హిందువులు



క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సత్కారం అందుకున్న స్వాములు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి తలపాగా శోభాయాత్ర మంగళవారం ఘనంగా జరిగింది. మహాశివరాత్రి పర్వదినం నాడు లింగోద్భవ సమయంలో స్వామి వారికి కట్టే తలపాగాను పల్లకిలో పట్టణమంతా ఊరేగించారు. పట్టణంలోని ధర్మపరిరక్షణా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శోభా యాత్రలో భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. పట్టణం మారుమోగేలా జై శ్రీరామ్, శంభో శంకర హర హర మహాదేవ అంటూ నామస్మరణ

తరలివచ్చిన హిందూ సంఘాలు

చేశారు. స్థానిక హౌసింగ్ బోర్డు రామాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర పట్టణ ప్రధాన కూడళ్లలో తిరుగుతూ మెయిన్ రోడ్డు మీదుగా పాత పోలీస్‌స్టేషన్, కారుమూరి వారి వీధి నుంచి క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంది. ఈ యాత్రలో భక్తులు, ఛవాకుల ట్రస్ట్, కాపు క్లబ్, వివిధ ఆలయ సంఘాల సభ్యులు, దాతలు దారి పొడవునా మజ్జిగ, తాగునీరు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, అర్చకులు యాత్రలో పాల్గొన్న స్వాములను సాదరంగా ఆహ్వానించి స్వామి వారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ యాత్రలో పట్టణంలో ఉన్న వ్యాపారస్తులు అందరూ మధ్యాహ్నం నుంచి స్వచ్ఛందంగా తమ వ్యాపార సంస్థలను మూసివేసి స్వామివారి శోభాయాత్రలో పాల్గొన్నారు. యాత్ర అనంతరం తమ వ్యాపారాలను యథావిధిగా చేసుకున్నారు. ఈ యాత్రలో రాజేష్‌నాథ్ జి అఘోరా, సాయిదత్త నాగానంద సరస్వతి, రాధామనోహర్ దాస్, యోగ అతిథి మహరాజ్, స్వామి స్థిత ప్రజ్ఞానంద స్వామీజులు వారి శిష్యబృందం సభ్యులు పాల్గొన్నారు. డీఎస్పీ మనోహరాచారి తన సిబ్బందితో యాత్రకు గట్టి భద్రత ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో క్షీరారామలింగేశ్వరస్వామి సేవా సమితి, గాయత్రి పురోహిత సంఘం, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, ఆర్‌ఎస్‌ఎస్ హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ చట్టరీత్యా నేరం

నరసాపురం: వెట్టిచాకిరీ చేయించడం చట్టరీత్యా నేరమని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ నెల 9 నుంచి 15 వరకూ జరుగుతున్న వెట్టిచాకిరీ నిర్మూలనా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కోవెల గుడి వద్ద ఉన్న సచివాలయంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వెట్టి చాకిరీ నిర్మూలనపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానల్ న్యాయవాదులు కటికరెడ్డి కరుణకుమార్, యర్రంశెట్టి దేవేంద్రఫణికర్, నారిన శ్రీనివాస్, బళ్లా శ్రీహరి, నక్కా ఆనందబాబు మట్లాడుతూ పరిశ్రమలు, షాపులు ఎక్కడా వెట్టిచాకిరీ చేయంచకూడదన్నారు. వెట్టి చాకిరీకి గురవుతుంటే న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించవచ్చని చెప్పారు.

చించినాడ వంతెనపై మోటార్ సైకిల్ లభ్యం

యలమంచిలి: చించినాడ వద్ద వశిష్ఠ గోదావరి నది వంతెనపై టీవీఎస్ ఎక్స్‌ఎల్ మోటార్ సైకిల్, ఒక జత చెప్పులు కనిపించడంతో గస్తీకి వెళ్లిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా బండి, చెప్పులు అక్కడి వదిలి గోదావరిలో దూకారా లేక ఎటైనా వెళ్లిపోయారా? అనే అనుమానం కలుగుతుంది. అయితే ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదు.

పంట నమోదు త్వరగా పూర్తి చేయాలి



మొగల్తూరులో పంట నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న జేడీఏ శ్రీధర్

మొగల్తూరు: పంట నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుడు (జేడీఏ)తాళ్ళూరి శ్రీధర్ ఆదేశించారు. మంగళవారం మొగల్తూరు1,2, రామన్నపాలెం 1,2 సచివాలయాల పరిధిలోని వ్యవసాయ భూములను పరిశీలించి పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేయించుకోవడం ద్వారా పంట విస్తీర్ణం, సాగు వివరాలు తెలియడంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట నష్టం జరిగితే పరిహారం పొందేందుకు దోహదపడుతుందన్నారు. అనంతరం ఆయా సచివాలయాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీఏ అనిల్ కుమారి, నరసాపురం, మొగల్తూరు మండల వ్యవసాయాశాఖాధికారులు శామ్యూల్ జాన్సన్, ఎం.సుజాత తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విస్తృతంగా రోటరీక్లబ్ సేవలు



శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

నరసాపురం: జిల్లాలో విస్తృతంగా రోటరీక్లబ్ సేవా కార్యక్రమాలు ఈ ఏడాది నిర్వహించాలని నిర్ణయించినట్టు 2023–24 సంవత్సరానికి సంబంధించి రోటరీ క్లబ్ జిల్లా అసిస్టెంట్ గవర్నర్‌గా కొత్తగా నియమితులైన తోట శ్రీనివాస్‌బాబు చెప్పారు. నరసాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీనివాస్‌బాబుకు స్థానిక శ్రీసూర్యా కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసబాబు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలను ఎంచుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. నరసాపురం రోటరీక్లబ్ అధ్యక్షుడు ఘంటశాల బ్రహ్మాజీ ఆధ్వర్యంలో శ్రీనివాసబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నరసాపురం ఫౌండర్ చైర్మన్ కోట్ల రామ్‌కుమార్, కార్యదర్శి చీడే పార్థసారధి, చెన్నంశెట్టి నాగు, తెనాకుల విజయకుమార్, అందే సత్యవతి, తోట నాని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శోభారాణి

నరసాపురం రూరల్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలని, వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు వృద్ధిలోకి రావాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శోభారాణి అన్నారు. మంగళవారం నరసాపురం మండలం సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిత్వ వికాశ నిపుణులు తాడేపల్లి మోహనరావు విద్యార్థులకు కూడిన అవగాహన కల్పించారు. వీరితోపాటు ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్, షద్రక్, రాజు తదితరులు విద్యార్థులకు పరీక్షల్లో విజయానికి అవసరమైన సూత్రాలను బోధించారు. కార్యక్రమంలో నరసాపురం ఏఎస్‌డబ్ల్యూవో కె.బాలుసాదన, కేఎస్ వెంకటేశ్వరరావు, బి.రాజు, పి.నాగసాయి, సూపరింటెండెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన



మంగళగుంటపాలెంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఉపాధ్యాయురాలు శాంతి సుధ అన్నారు. నరసాపురం మండలంలోని మంగళగుంటపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జరిగిన కిశోర బాలికలు, బాల్య వివాహాలపై అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని, విద్యార్థులు బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి సూచించారు. మంగళవారం స్థానిక పెన్మత్స రంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు బాల్య వివాహాలు, వాటి అనర్థాలు అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌వీ మూర్తిరాజు, మహిళా పోలీసులు కల్యాణి, సుధారాణి, మేరీపుష్పరాజ్యం, రంగనాయకమ్మ పాల్గొన్నారు.

చంద్రబాబువి కుటిల యత్నాలు



పెనుగొండలో గడపగడపకు మన ప్రభుత్వంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పేదప్రజలను మరోసారి మోసం చేయడానికి చంద్రబాబు, వారి దుష్ట చతుష్టయం కుటిల యత్నాలు చేస్తున్నారని, ప్రజలు మోసపోవద్దని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం పెనుగొండలో శాంతి నగర్, దొంగగూడెం, మారెమ్మ గూడెం, ఇందిర శాంతి నగర్‌లలో గడపగడపకూ మన ప్రభుత్వంలో పాల్గొని లబ్ధిదారులకు అందిన సంక్షేమాన్ని వివరించారు. ఎప్పుడూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 10 శాతం కూడా అమలు చేయని చంద్రబాబు, నేడు నవరత్నాలకన్నా అధికంగా సంక్షేమాన్ని అమలు చేస్తానని మభ్యపెడుతున్నారన్నారు. నిన్న మొన్నటి వరకూ నవరత్నాలుపై విమర్శలు చేసిన చంద్రబాబు, ఇప్పుడు యూ టర్న్ తీసుకొని సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమాన్ని అమలు చేస్తానంటున్నారన్నారు. దీనికి దత్తపుత్రుడు సైతం తోడై ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా లేని విధంగా పేద ప్రజల సంక్షేమం కోసం రూ. రెండు లక్షల కోట్లుకు పైగాఖర్చు చేశారన్నారు. ప్రతీ ఇంటికి, ప్రతీ మహిళకు లబ్ధి చేకూరే విధంగా సీఎం జగన్ పథకాలను అమలు చేసారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ పుత్తినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన, వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి మల్లి, ఎంపీటీసీలు తాడి సుబ్బిరెడ్డి, చిన్నం ఏడుకొండలు, రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు,మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, పంచాయతీ సభ్యులు పుత్తినీడి శ్రీను,వెలగల శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు ఆకెళ్టి చంటి, దంపనబోయిన బాబూరావు, గాజుల బులిపుల్లారావు,పలివెల శ్రీను, మెరిపే నాని పాల్గొన్నారు.

అమరజవాన్లకు నివాళి



అమర జవాన్లకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు, లయన్స్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: పుల్వామా దాడిలో వీర మరణం పొందిన అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముచ్చర్ల వెంకట సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక జీవీఎస్‌విఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో పుల్వామా అమర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పుల్వామా వద్ద ఉగ్రమూకలు దాడి చేసి 40 మంది జవాన్లను పొట్టన పెట్టుకున్నారన్నారు. అనంతరం వీర జవాన్ల మృతిపట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చల్లా వెంకట ఆదినారాయణ, మాఘం నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్, ఆర్.శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

సిద్ధాంతంలో

పెనుగొండ: పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు సిద్ధాంతంలో ఘనంగా నివాళులర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మంగళవారం రాత్రి గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు(చంటి) ర్యాలీని ప్రారంభించారు. అమరవీరుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పెనుగొండ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు, సిద్ధాంతం ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పటిష్టంగా ఎన్నికల కోడ్ అమలు

పాలకొల్లు అర్బన్: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఈ కారణంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు అధికారుల అనుమతులు లేకుండా నిర్వహించరాదని ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు విలేకరులకు చెప్పారు. అలాగే గ్రామాల్లో రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, ప్రచార బోర్డులు తొలగించమని సచివాలయ కార్యదర్శులకు ఆదేశాలిచ్చామన్నారు. రాజకీయ పార్టీ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయాలని సూచించామన్నారు.

క్రీడాకారుల ప్రతిభ అభినందనీయం



రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత పతకం సాధించిన మార్టేరు బాస్కెట్‌బాల్ క్రీడాకారులను అభినందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్ర స్థాయి పోటీల్లో మార్టేరు ఎస్వీజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారుల ప్రతిభ అభినందనీయమని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. విజయవాడలో 11 నుంచి 13 వరకూ జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 బాస్కెట్ బాల్ పోటీల్లో మార్టేరు విద్యార్థులు రజత పతకం సాధించడంతో మంగళవారం తూర్పుపాలెంలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. అదేవిధంగా జాతీయ స్థాయిలకు రాష్ట్ర జట్టుకు ఎంపికైన నాని, సతీష్ సందీప్‌లను ప్రతిభ కనబరిచి జాతీయ విజేతగా రాష్ట్ర జట్టును నిలపాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ శివజ్యోతి, పీడీ కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి వేణుబాబు, కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, అల్లం భాస్కరరెడ్డి, నెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు పనుల పరిశీలన

పెనుగొండ: ఆచంట రామేశ్వర స్వామి సత్రం పక్క నుంచి సంత మార్కెట్ వరకూ శరవేగంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనులను మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు మంగళవారం పరిశీలించారు. మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సహకారంతో బైపాస్ రోడ్డు నిర్మాణం శరవేగంగా పూర్తి చేయడానికి సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు కృషి చేశారు. సీసీ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని రంగనాథరాజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ నెక్కంటి రామలింగేశ్వరరావు, మెండే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మొగల్తూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గృహసారథులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కృషి చేయాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. మంగళవారం మండలంలోని పేరుపాలెం సౌత్, నార్త్, కేపీ పాలెం నార్త్, సౌత్, మోడి, వారతిప్ప గ్రామాలకు సంబంధించి పేరుపాలెం సౌత్‌లో ఆయా సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, గృహ సారథుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మొగల్తూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో రామన్నపాలెం 1,2, శేరేపాలెం,కొత్తపాలెం, మొగల్తూరు నాలుగు సచివాలయ పరిధిలోని వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అమలు చేస్తున్న, చేయబోయే సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి అందించాల్సిన బాధ్యత మీపైనే ఉందని ప్రసాదరాజు అన్నారు. గత ప్రభుత్వంలా ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వం తమది కాదని, అధికారంలోకి రాకముందు ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా అమలు చేసే ప్రభుత్వం తమదని చెప్పాలని కోరారు. అంతేకాక నరసాపురం నియోజకవర్గంలో చేపట్టిన, పూర్తి చేసిన అభివృద్ధికార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలన్నారు. వలంటీర్లు తమ పరిధిలో ఏ సమస్యలు ఉన్నా వాటిని సంబంధిత కన్వీనర్లు, లేదా తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.